
# బలిదానం



సిద్దినేని
వెంకటేశ్వరరావు

స్టేషనుకు జేరేసరికే 'ప్లాట్ ఫాం' మీద నుండి రైలు బయలుదేరడానికి సిద్దంగా ఉన్నట్లు ఎనౌన్స్ చేస్తున్నారు.

పది రూపాయల నోటిచ్చి మిగిలిన డబ్బులు కూడా తీసుకోకుండా బుకింగ్ క్లర్క్ చేతిలో టికెట్టు లాక్కుని '1ఎ' ప్లాట్ ఫాం మీదకు వచ్చేసరికి, రెండవ నెంబరు ప్లాట్ ఫాం మీద నున్న రైలు కదలడం గమనించాను.

మానవ ప్రయత్నం చేసి రెండవ నెంబరు ప్లాట్ ఫాం మెట్లు దిగేసరికి రైలు ప్లాట్ ఫాం చివరకు జేరుకుంది.

ఇక నెక్స్ట్ ట్రైన్ కోసం ఇంకొక గంటయినా వెయిట్ చేయవలసిందేనని అనుకుంటూ నీరసంగా కూలబడ్డాను 'ప్లాట్ ఫాం' మీద నున్న సిమెంట్ బెంచీలో.

"ప్రొద్దునె ఎవరి ముఖం చూసానో, ఈ రోజు ట్రైన్ మిస్ అయ్యాను" అనుకున్నాను మనసులో. అనుకున్న ఏ కార్యక్రమం జరగక పోయినా ఇలా అనుకునే అలవాటు నాకూ ఉంది. కాని ఈ రోజు స్టేషనుకు జేరడంలో ఆలస్యానికి కారణమయిన 'సుబ్బారావు' నా కళ్ళముందు మెదిలాడు.

'సుబ్బారావు' అంటే మామూలు మనిషి కాదు. తన ఇంటి పేరులోనే ఉన్న 'సుత్తి' ని సార్థకం చేస్తూ ఆఫీసుకు వచ్చిన దగ్గర నుండి పర, తమ, స్త్రీ, పురుష భేధాల్లేకుండా అందరితోనూ పంతుల వారీగ ఏదో ఒకటి మాట్లాడుతూనే ఉంటాడు.

"పని పెండింగు ఉంది సుబ్బారావ్" అని ఎవరైనా తప్పించుకో జూసినా, ఏ ఆఫీసులో ఏ సీట్లో ఎంత పని పెండింగు ఉందో లెక్కలు గట్టి మరో సుత్తి ప్రారంభిస్తాడు. అందుకనే సుబ్బారావు ఏం మాట్లాడదలచినా ఎవరూ ఎదురు చెప్పరు. 'ఉ' కొడుతూనే తమపని తాము చేసుకుపోతుంటారు కొందరు.

ఆఫీసు వేళల్లో అంటే ఏదో టైం పాస్ అవుతుందిలే, అనుకుంటే, ఆఫీసు అయిన తరువాత కూడా ఎవరో ఒకరిని పట్టుకుని ఇంటికి వెళ్ళనీయకుండ హోటలుకో, 'బార్' కో, సినిమాకో, కనీసం లేదంటే 'పార్కు కయినా లాక్కుపోయి తన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిస్తాడు.

సుబ్బారావు ఈ విపరీత ప్రవర్తనకి అతని జీవితంలో ఏదో 'ఫ్లాష్ బాక్' ఉందని. అది మరచి పోవడానికే ఇలా కాలం గడిపేస్తుంటాడని అంటుంటారు. కాని ఏ నాడూ, ఎవరూ ధైర్యం చేసి ఆ విషయం సుబ్బారావు నడగ లేక పోయారు.

గత నాలుగు సంవత్సరాలుగా ప్రక్క ఊరునుండి ప్రతి రోజూ పీజనుపై విజయవాడ ఆఫీసుకు వచ్చిపోతున్నా ఏ రోజూ ట్రైనుకు లేటు కాలేదు. కాని, సుబ్బారావు బారి నుండి బయటపడేసరికి ఈ రోజు ట్రైన్ మిస్ అయింది. ఇంటి వద్ద ఏం తిట్లు తినవలసి వస్తుందో ఊహించుకుంటూ తల ప్రక్కకు తిప్పి రైలు వెళ్ళిన వైపు చూసాను.

నా కళ్ళను నేనే నమ్మలేక పోయాను. 'ప్లాట్ ఫాం' దాటిన రైలు ఇంకా కొంత దూరంలో ఆగి ఉన్నట్లు కనిపిస్తుంది. నమ్మలేక మళ్ళీ పరిశీలనగా చూసాను.

అనుమానంలేదు రైలు ఆగే ఉంది.

ఈ సారి "ఉష"ను జ్ఞాపకం చేసుకుని రన్నింగ్ తీయడం ప్రారంభించాను.

'ప్లాట్ ఫాం' కు కొంత దూరంలో రైలు ఆగి ఉండడమే కాకుండా కొంతమంది ప్రయాణీకులు క్రిందకు దిగుతున్నారు.

"ఏం జరిగిందని" అడిగాను ఒకతన్ని.

"ఏమోనండి తెలియదు, ఇంజను దగ్గర మాత్రం జనం ఉన్నారు. మరి ఏం జరిగిందో!" అతని సమాధానం.

అసలు రైలంటూ అందింది కాబట్టి, ఏం జరిగిందో తెలుసుకుందామనీ నేనూ ఇంజను వద్దకు జేరుకున్నాను.

ఇంజనుకు ముందు కొంత దూరంలో ఒక నడివయసు స్త్రీ రైలు పట్టాల పై కూర్చుని ఉంది. తన చుట్టూ ఉన్న మనుషులను గాని, ఆగి ఉన్న రైలు బండిని గాని గమనించనట్లు తీక్షణంగా శూన్యంలోకి చూస్తూ ఏదో సుషుప్తావస్థలో ఉన్నట్లు గంభీరంగా ఉంది.

పట్టాల మీదనుండి లెమ్మని కొందరు గద్దిస్తున్నారు. మరి కొందరు ఎవరికీ వినపడకుండా ఏదో గుస గుస లాడుతున్నారు.

అక్కడ జేరిన గుంపులో నుండి ఇద్దరు పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ఆమెనే చూస్తున్నారు. ఏడెనిమిది సంవత్సరాల మధ్య ఉంటుంది వయసు. చింపిరి జుట్టు, చినిగిన బట్టలు, ఈ దేశంలో మెజారిటీ ప్రజల చిహ్నాలుగా బక్క చిక్కిన శరీరాలతో హృదయ విదారకంగా ఏడుస్తూ "మా అమ్మను బయటకు లాగండి" అంటూ అంద



రినీ వేడుకుంటున్న ఆ దృశ్యం ఎంతటి కఠిన హృదయాలనయినా కదిలించి వేస్తుంది.

ఈ మోసపు ప్రపంచపు కుట్రలు, కుతంత్రాలు, సమాజపు తీరును అర్థంచేసుకోలేని వయసులో కూడా ఆ పసి మనసులు తమ తల్లిని రక్షించుకోవాలని పడే ఆరాటం కొంత మందిలో స్పందన కలిగించింది.

'అసలేం జరిగిందని' పిల్లల్నిద్దరినీ ప్రశ్నించాడొక పెద్దతరం మనిషి.

"మా అయ్య రిచ్చాలాగుతాడండి. డబ్బులింటికి తేకుండా తాగొచ్చి ఎపుడూ అమ్మను కొడతాడండి. అన్నం లేదంటే అమ్మ మీద కోపంతో మమ్మల్నికూడా కొడతాడండి. మధ్యాన్నం మేము కూడా అన్నం తినలేదండి. అన్నం పెట్టలేదని అమ్మను గట్టిగా కొట్టి ఎటో ఎల్లిపోయాడండి. అందుకే అమ్మ చచ్చిపోతానని వచ్చిందండి." అని తన కుటుంబం గురించి తన కర్థమయినంతవరకూ క్లుప్తంగా చెప్పింది ఇద్దరిలో పెద్దపిల్ల, వెక్కి వెక్కి ఏడుస్తూనే.

ఆ పాప చెప్పిన దీనగాథ ఎందరిని కదిలించిందో చెప్పలేనుగాని, నా ఆలోచనలో మాత్రం గతాన్ని త్రవ్వడం ప్రారంభించాయి. పస్తులుండే పేదరికాన్ని చవిచూడక పోయినా, నా జీవితపు ప్రారంభ దశలో బీదతనపు ఉక్రోష జ్వాలలతో నా హృదయం అపుడపుడు రగులుతుండే విషయం నాకింకా గుర్తేఉంది.

అసలు భగవంతుడు పేదవాళ్ళను ఎందుకు సృష్టించాడో (?) అందరికీ అన్ని రకాల సరిపోయే డబ్బు ఇచ్చి ఉంటే ఏం బోయింది?- అని ప్రశ్నించుకునే వాడిని చాలాసార్లు.

కాని, జీవిత మనే అసలు దశలోకి ప్రవేశించిన తరువాత అదొక పిచ్చి ప్రశ్న అనిపించింది. దోచుకునే వాడే ధనవంతుడు, దోపిడికి గురి అయ్యేవాడుపేదవాడు. అంతేకాక ధనికుల చేత పరిహసించబడటం కోసమే బీదవాళ్ళు సృష్టింప బడ్డారని అనుభవ పూర్వకంగా అర్థం చేసుకున్నాను.

త్రాగి వచ్చి పెళ్ళాన్ని పీడించే రిక్షా మొగుడిని, త్రాగడానికి పబ్లిక్ లైసెన్స్ ఇస్తున్న ప్రభుత్వాన్ని కసితీరా తిడుతూ తన కక్ష తీర్చుకుంటున్నాడు ఒకాయన.

"ఇద్దరి పిల్లల్ని గాలికి వదిలేసి నీ దారి నువ్వు చూసుకుంటే, వీళ్ళకు దిక్కెవరు? ఎలాగో కూలి, నాలి చేసుకుంటూ అయినా వాళ్ళను పెంచాలని" ఉచిత సలహా మరొకరిది.

అయినా ఆమెలో ఉలుకులేదు, పలుకులేదు. అదే చూపు. అదే తీక్షణం.

"ఇలా అయితే లేవదుగాని రైల్వే పోలీసులని పిలవండి" పేదరికం మీద తనకున్న ఏవగింపునంతా వ్యక్తం చేస్తూ తెల్ల బట్టల వ్యక్తి గర్జించాడు.

అప్రయత్నంగా నా చేయి జేబుని తడిమింది. పర్సు ఓపెన్ చేసి చూసాను. రెండు కొత్త వందరూపాయల నోట్లు పర్సు మడతల్లో నలిగి-పోతున్నట్లు దీనంగా చూసాయి నావైపు.

రెండింటిలో ఒక దానిని బయటకు తీసాను.

అంతలో నా భుజం మీద ఎవరిదో చేయి పడటంతో తల ప్రక్కకు తిప్పి చూసాను. ఎవరో అపరిచిత వ్యక్తి. కలుపుగోలుగా నవ్వాడు.

నాకు తిరిగి నవ్వడానికి మనసంగీకరించలేదు. ఏమిటన్నట్లు కళ్లతోనే ప్రశ్నించాను.

"దానం చేస్తున్నారా?" అతని ప్రశ్న.

అవునన్నట్లు తల ఊపాను.

"భలేవాళ్ళే, అమాయకుల్లా ఉన్నారు. ఇలాటి మోసాలు ఎన్నో జరుగుతున్నాయి ఈ రోజుల్లో. ఇదంతా ఒక నాటకం సార్. ఇలా తల్లీ, పిల్లలంతా కలసి నాటకాలాడుతూనే సంపాదిస్తుంటారు. చూడండి, నాలుగు తంతే అదే లేచిపోతుంది-------" అని ఇంకేమోమో మాట్లాడుతున్నాడతను.

అతను వాళ్ళ గురించి చాలా దారుణంగా ఊహిస్తున్నాడనిపించింది. ముక్కుపచ్చలారని ఆ పసిపిల్లలు కూడా ఇంతటి మోసానికి సాహసిస్తారంటే నా మనసంగీకరించడం లేదు.

వందనోటుతో ముందుకు వెళ్ళబోయిన నా చేయి అతని మాటల ప్రభావానికి గురి అయి తటపటాయిస్తుంటే, అతనే నా చేతిలోని వందనోటు తీసుకుని తిరిగి నా జేబులో పెట్టాడు.

"తప్పుకోండి, తప్పుకోండి" అంటూ లాఠీలు విదిలిస్తూ రైల్వే పోలీసులు రావడంతో అందరితో బాటు నేనూ ప్రక్కకు తొలిగాను.


"ఏమే, ఎన్నిసార్లిలా పట్టాల మీద కూర్చుంటావే (?)" అంటూ చెరొక జబ్బ పట్టుకుని ఆమెను బయటకు ఈడ్చారు వచ్చిన ఇద్దరు పోలీసులు. ఎన్నాళ్ళనుండో తన లాఠీకి పని తగలనట్లు "ఫట్, ఫట్" మని జోరుగా విదిలిస్తూ తన లాఠీకి పని బెట్టాడు ఒక పోలీసు.

అధికారం ముందు పేదరికం తల వంచక తప్పిందికాదు. రానని మొరాయిస్తున్నా. ఆమెను బరబరా లాక్కెళుతున్నారు.

"మా అమ్మను వదిలెట్టండి, మేం ఎల్లిపోతాం" అంటూ పిల్లలిద్దరూ పోలీసుల కాళ్ళు పట్టుకుని బ్రతిమలాడుకుంటున్నారు తల్లిని రక్షించుకోవాలని ఆ పసిమనసుల పడుతున్న ఆరాటం చూసిన నాక దుఃఖంతో బాటు ఉద్రేకం కూడా తన్నుక వచ్చింది.

వెంట పడుతున్న పిల్లల్ని విదిలించి లాఠీలు ఝుళిపించే సరికి కొంత దూరంలో ఆగిపోయారు వారిద్దరూ. ఈడ్చుకు వెళ్తున్న తల్లిదీనావస్థను చూస్తూ బాధ్యతా రహితుడయిన తండ్రి అండలేక, ఉన్న తల్లి నీడను కూడా పోగొట్టుకుంటూ ఏకాకులుగా నిలబడిన ఆ లేత మనసులు 'మేం పేదవాళ్ళమెలా అయ్యాము (?) ' అని ఈ సమాజాన్ని ప్రశ్నిస్తున్నాయి.

రైలు తిరిగి కూత బెట్టడంతో, అంద



రీతిక శీర్షిక యువతకై ప్రత్యేకించిన శీర్షిక. యువకవులు, కథకులు అనేకమంది తమ కథలను, కవితలను 'ఆహ్వానం' పత్రికకు పంపుతున్నారు. వీరిని ప్రోత్సాహించేందుకై రీతిక శీర్షికలో క్రొత్త కవులకు, కథకులకు కొన్ని పేజీలు కేటాయిస్తున్నాం. ఈ అవకాశాన్ని వినియోగించుకోదలచిన యువతరం తమ కథలను, కవితలను సామాజిక అవగాహన కొరవడకుండా సంక్షిప్తంగా రాసి పంపితే ప్రచురిస్తాం.

—ఎడిటర్

రితో బాటు నేనూ వారిలో చోటు చేసుకున్నాను. అయినా మనసంతా గడచిన సంఘటన గురించే ఆలోచిస్తుంది.

* * *

మరుసటి రోజు 'ఉదయం' ట్రైనుకు యథావిధిగా ఆఫీసుకు బయులుదేరాను.

రైలు "రామవరప్పాడు" స్టేషను దాటి కొంత దూరం వెళ్ళగానే 'స్లో' అవుతూ ఆగిపోయింది. అయిదు నిముషాలయినా రైలు కదలక పోవడంతో కారణమేమయి ఉంటుందా అని, డోర్ వద్దకెళ్ళి తొంగి చూసాను.

నిన్న సాయంత్రం మాదిరిగానే ఇంజను వద్ద జనం మూగుతున్నారు.

"ఏమయింది?" అటునుండే వస్తున్న ఒక వ్యక్తి నడిగాను.

"ఎవరో రైలు క్రింద పడ్డారు."

క్షణం కూడా ఆలస్యం చేయకుండా పరుగు లాటి నడకతో అక్కడకు జేరుకున్నాను.

గుర్తుపట్టడానికి వీలులేకుండా ఇంజను చక్రాల మధ్య ఇరుక్కుపోయిన స్త్రీ మృతదేహం. అంతా రక్తపు మడుగు.



ఓ గుడ్డివాడు "కళ్ళులేని కబోధిని బాబూ ధర్మం చెయ్యండి, పుణ్యం వస్తది" అని అడుక్కుంటున్నాడు.

వెంటనే ఆప్రక్కనే కూచున్న కాళ్ళు-లేని కుంటివాడు ఎలా అడుక్కోవాలో తెలీక "కాళ్ళులేని కబోధిని బాబూ" అన్నాడు.

ఆత్రంగా చుట్టూ పరికించాను. అనుమానం లేదు, ఆ యిద్దరి పిల్లల తల్లిదే ఈ మృతదేహం.

కొంత దూరంలో అదే చింపిరి జుత్తు, అదే చినిగిన బట్టలతో ఆ ఇద్దరు పిల్లలు తిరిగి రాని తమ తల్లికోసం, మృతదేహం వైపు బిక్కుబిక్కుగా చూస్తూ ఏడుస్తున్నారు.

దీనికి కారకులెవరు? ఆ పిల్లలకు దిక్కెవరు? ఇలా ఒకదాని వెంట ఒకటి, ప్రశ్నల పరంపర నా మెదడును తొలచి వేస్తున్నాయి. ఈ మరణానికి నేను కూడా కారణమేమో? విజ్ఞతను ప్రక్కన పెట్టి, నిన్న ఎవరో ఒక మామూలు వ్యక్తి చెప్పిన సాదా మాటలు నమ్మి ఇవ్వబోయిన వంద నోటును వెనక్కు తీసుకోకుండా ఉంటే ఈ రోజు ఈ పిల్లలు అనాథలయి ఉండేవాళ్ళు కాదేమో! ఇంకా కొన్నాళ్ళయినా తమ తల్లిని చూసుకునే అదృష్టం ఉండేదేమో.

జేబులో నిన్నటి వందనోటు కోసం వెదికాను. "చూసావా నాపవరు?" అంటూ ఫక్కున నవ్వింది వందనోటు.

దానినలాగే పట్టుకుని ఆ ఇద్దరి పిల్లల వైపు నడిచాను.

ఆ వందనోటు చనిపోయిన వాళ్ళ అమ్మను తిరిగి రప్పించగలదనీ కాదు, వాళ్ళ జీవితాలకు ఒక శాశ్వత పరిష్కారం ఇస్తుదనీ కాదు-- "దోషిగా నిలదీస్తున్న నా మనసునీ, అంతరాత్మనీ సంతృప్తిపరచడానికి--"

